Registered No. HSE/49. [Price : Rs.2-00 Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

**No. 14 ] AMARAVATI, MONDAY, 22nd NOVEMBER , 2021.**

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 22nd November, 2021.

## L. A. Bill No. 14 of 2021

**A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH (REGULATION OF TRADE IN INDIAN MADE FOREIGN LIQUOR, FOREIGN LIQUOR) ACT, 1993.**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventy Second Year of the Republic of India as follows,-

1. (1) This Act may be called the Andhra Pradesh (Regulation of Trade in Indian Made Foreign Liquor, Foreign Liquor) (Amendment) Act, 2021. Short title and Commencement.

(2) It shall be deemed to have come into force with effect on and from the 3rd September, 2021.

2. In the Andhra Pradesh (Regulation of Trade in Indian Made Foreign Liquor, Foreign Liquor) Act, 1993, at the beginning and before section 1, the following Chapter shall be added, namely,- Insertion of Chapter-I. Act No. 15 of 1993.

**"CHAPTER-I"**

3. In section 6 of the Act, after sub-section (1), the following proviso shall be added, namely,- Amendment of section 6

"Provided that it shall be competent for the Corporation to inter alia, also undertake implementation of welfare programmes to benefit the members of scheduled castes, scheduled tribes and backward classes, as a part of its main objects, as enabled in chapter-II of the Act, as hereinafter provide."

Insertion of new Chapter- II.

4. After section 6 of the Act, the following Chapter shall be inserted, namely,-

**"Chapter- II**

6A : In this chapter, unless the context otherwise requires :-

(a) Andhra Pradesh State Beverages Corporation Limited (herein after referred to as "Corporation"), means the Company established under the Companies Act, 2013 bearing CIN No. U15400AP2015SGC097161 to perform and undertake such activities enabled as per its Memorandum of Association (MOA) and Articles of Association, as amended from time to time;

(b) "Backward classes" in relation to the State of Andhra Pradesh shall have the same meaning and inclusive of all classes in the list of Socially and Educationally Backward classes under Articles 15 (4) and 16 (4) of the Constitution of India;

(c) "Government" means the Government of Andhra Pradesh;

(d) "Scheduled Castes" in relation to the State of Andhra Pradesh shall have the same meaning as indicated in the list notified under Article 341 of the Constitution of India;

(e) "Scheduled Tribes" in relation to the State of Andhra Pradesh shall have the same meaning as indicated in the list notified under Article 342 of the Constitution of India ;

(f) "State" means the state of Andhra Pradesh.

6B. Statutory status of the Corporation: The main objectives of the Corporation, shall inter alia include the following, in addition to the existing objectives:

(1) To utilize its income exclusively to promote the interests of the members of scheduled castes, scheduled tribes and backward classes in the State of Andhra Pradesh by implementation of various welfare schemes entrusted to the Corporation under this Act.

(2) In furtherance of the above, to include in its objectives, the activity of the servicing of the debt, if any incurred by the Corporation, from out of its exclusive operations, for the purposes of carrying out its principal objectives, i.e., the monopoly in liquor and the other main object being to implement the welfare programmes, as hereinafter provided for.

Provided that the Corporation shall secure amendments to its Memorandum of Association and Articles of Association, in accordance with the above and shall continue to abide by the provisions of the Companies Act, 2013.

6C. The Government shall from time to time, entrust to the Corporation, the implementation of welfare programmes initiated for the purpose of promoting the

interests of the members of Scheduled Castes, Scheduled Tribes and Backward Classes, in addition to the schemes entrusted under Section 6D.

6D. With effect from the date as would be notified by the Government, the Corporation shall be responsible for implementing the welfare programmes named, YSR Cheyutha, YSR Aasara, Jagananna Ammavodi, to the extent of their application to the Schedules Castes, Scheduled Tribes and Backward Classes in the State of Andhra Pradesh exclusively from out of the commercial activities of the Corporation:

For the purposes of this section:

(a) YSR Cheyutha shall have the same meaning ascribed to it in G.O. Rt. No. 488, PR & RD (RD-I) Department, dated 21st August, 2020 modified from time to time.

(b) YSR Asara shall have the same meaning ascribed to it in G.O. Rt. No. 654, PR & RD (RD-I) Department, dated 21st August, 2020 modified from time to time.

(c) Jagananna Ammavodi shall have the same meaning ascribed to it in G.O. Ms. No. 79, School Education (Prog-II) Department, dated 4th November, 2019 modified from time to time.

6E. (1) The Corporation shall maintain books of account and other books in relation to the business and transactions in such form, and in such manner, as prescribed under the Companies Act, 2013.

(2) The accounts of the Corporation shall be audited by an Auditor appointed by the Government, in consultation with the Comptroller and Auditor General of India.

(3) Within six (6) months from the end of the financial year, the Corporation shall send a copy of the accounts audited together with a copy of the report of the Auditor thereon to the Government.

(4) The Government shall cause the accounts of the Corporation together with the audit report thereon forwarded to it under sub-section (3) to be laid before the State Legislature, as far as possible before expiry of the next succeeding year to which the accounts and the report are related.

6F. (1) Notwithstanding anything contained in section 6E, the Government may order that there will be concurrent audit of accounts of the Corporation by such person as it thinks fit. The Government may also direct a special audit to be made by such person as it thinks fit of the accounts of the Corporation relating to any particular transaction or class or series of transactions of a particular period.

(2)When an order is made under sub section (1), the Corporation shall present or cause to be presented for audit all such accounts and shall furnish to the person, for such information as the said person may require for the purpose of audit.".

Insertion of Chapter-III.

5. After section 6F of the Act as so inserted and before section 7, the following Chapter shall be inserted, namely, -

**"Chapter- III"**

Repeal and Savings. Ordinance No. 15 of 2021.

6. (1) the Andhra Pradesh (Regulation of Trade in Indian Made Foreign Liquor, Foreign Liquor) (Amendment) Ordinance, 2021 is hereby repealed.

(2) Notwithstanding such repeal, anything done or any action taken under the said Ordinance shall be deemed to have been done or taken under this Act.

## STATEMENT OF OBJECTS AND REASONS

The Andhra Pradesh State Beverages Corporation is a government company registered under the provisions of the Companies Act, 2013 and bearing CIN U15400AP2015SGC097161 in the year 2015, which is now conferred the exclusive privilege of selling by Shop for the whole of Andhra Pradesh under section 6(1) of the Andhra Pradesh (Regulation of Trade in Indian Made Foreign Liquor, Foreign Liquor) Act, 1993 vide Act No. 23 of 2019;

In the scheme of the Act and the nature of operations of the company, operating in compliance with the provisions of the Companies Act, 2013, the Company is a revenue earning company, as an instrumentality of State, with an independent existence and operations, with its staff, infrastructure and assets. Since any activity in liquor, is per se, res extra commercium, the Corporation which is in the monopoly of the same, is being enabled to undertake welfare measures, from out of its revenues, to exclusively cater to the needs of members of scheduled castes, scheduled tribes and backward classes, as a part of its overall responsibility to provide for and sustain social and sustainable goals of development;

The Company is now functioning with its objectives limited to as under:

(1) To carry on the business as manufacturer, purchaser, producer, processor, grower, fermentator, distiller, refiner, maker, inventor, convertor, importer, exporter, indenter, bottler, trader, buyer, seller, retailer, wholesale supplier, packer, mover, preserver, stockiest, representative or agent, sub-agent, commission agent, more particularly as an agent on commission to handle such activity or activities on behalf of the Government of Andhra Pradesh in connection with the Government's wholesale and retail trade in alcohol, merchant, distributor, consignor, jobber, broker, trustees, attorneys, concessionaire or otherwise to deal in all kinds of alcohol and all other beverages and mineral waters suitable for human consumption.

(2) To carry on the business as manufacturer, purchaser, producer, processor, grower, fermentator, distiller, refiner, maker, Inventor, convertor, importer, exporter, indenter, bottler, trader, buyer, seller, retailer, wholesale supplier, packer, mover, preserver, stockiest, representative or agent, sub-agent, commission agent, more particularly as an agent for the Government of Andhra Pradesh in connection with the Government's wholesale and retail trade in alcohol, merchant, distributor, consignor, jobber, broker, trustees, attorneys, concessionaire or otherwise to deal in rectified spirits, all kinds of alcohol and other spirits suitable for industrial use;

In order to empower the Corporation with the objectives of undertaking the implementation of social welfare programme oriented exclusively for the benefit of scheduled castes, scheduled tribes and backward classes and with a view to providing it the status of an entity regulated by State law, it is decided to confer upon it the status of an entity legislatively enabled to perform its various functions, including implementation of the schemes of welfare enunciated by Government with suitable provisions

of legislative oversight, institutional check and balance over its activities including accountability to the legislature;

Since the legislature is not in session and the delivery of social welfare programmes and incidental activities being one continuous process, the emergent circumstances are to provide for statutory backing to the functions of the Corporation. In view of the Covid-19 situation and the potential of third wave of Covid-19, the legislature is not likely to be convened anytime soon and since the activities sought to be undertaken by the Corporation in pursuance of the proposed amendments under the ordinance, enable a dedicated infrastructure, identified manpower and operations of the Corporations specifically oriented to achieve the objectives of effective delivery of benefits to the members of SCs, STs and BCs, cannot be delayed. The ordinance is required to be issued with the earnest obligation on the State to comply with Article 213 of the Constitution of India, to secure legislative ratification of the same. Since the activities of the Corporation enabled under the Act, involve interface and contracts with multiple agencies, it is essential that it has the statutory status with obligations of accountability to the legislature and therefore the ordinance in urgent circumstances in public interest;

As the Legislature of the State is not then in session, having been prorogued, and it has been decided to give effect to the above decision immediately, the Andhra Pradesh (Regulation of Trade in Indian Made Foreign Liquor, Foreign Liquor) (Amendment) Ordinance, 2021 (Andhra Pradesh Ordinance No. 15 of 2021) was promulgated by His Excellency the Governor on the 2nd September, 2021 which has been published in the Andhra Pradesh Gazette on 3rd September, 2021.

The Bill seeks to replace the said Ordinance and to give effect to the above decision.

**K. NARAYANA SWAMY,**
DEPUTY CHIEF MINISTER
(EXCISE)

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLEY**

0000

The Andhra Pradesh (Regulation of Trade in Indian Made Foreign Liquor, Foreign Liquor) (Amendment) Bill, 2021, after it is passed by the Legislature of the State, may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**K. NARAYANA SWAMY,**
DEPUTY CHIEF MINISTER
(EXCISE)

**P. BALAKRISHNAMACHARYULU,**
Secretary to State Legislature.

## ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

### ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2021, నవంబరు నెల, 22వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2021లోని 14వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ (స్వదేశంలో తయారైన విదేశీ మద్యము, విదేశీ మద్యముల వ్యాపార క్రమబద్ధీకరణ) చట్టము, 1993ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బై రెండవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ (స్వదేశంలో తయారైన విదేశీ మద్యము, విదేశీ మద్యముల వ్యాపార క్రమబద్ధీకరణ) (సవరణ) చట్టము, 2021 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము మరియు ప్రారంభము.

(2) ఇది, 3 సెప్టెంబరు, 2021వ తేదీన మరియు అప్పటి నుండి అమలులోనికి వచ్చినట్లు భావించబడవలెను.

2. ఆంధ్రప్రదేశ్ (స్వదేశంలో తయారైన విదేశీ మద్యము, విదేశీ మద్యముల వ్యాపార క్రమబద్ధీకరణ) చట్టము, 1993లో ప్రారంభములో మరియు 1వ పరిచ్ఛేదమునకు ముందు ఈ క్రింది అధ్యాయమును చేర్చవలెను, అదేదనగా,- అధ్యాయము-Iని చొప్పించుట. 1993లోని 15వ చట్టము.

**"అధ్యాయము-I"**

3. చట్టములోని 6వ పరిచ్ఛేదములో ఉప-పరిచ్ఛేదము (1) తరువాత ఈ క్రింది వినాయింపును చేర్చవలెను, అదేదనగా,- 6వ పరిచ్ఛేదమునకు సవరణ.

"అయితే, ఇందు ఇక మీదట నిబంధించినట్లుగా, ఈ చట్టములోని అధ్యాయము-IIలో వీలు కల్పించినట్లు దాని ప్రధాన ఉద్దేశ్యములలో భాగంగా, అనుసూచిత కులములు, అనుసూచిత జనజాతులు మరియు వెనుకబడిన తరగతుల సభ్యుల ప్రయోజనార్థం సంక్షేమ కార్యక్రమములను అమలుపరచుట వంటి ఇతర విషయములతో పాటు ఏదేని కార్యకలాపమును చేపట్టుటకు కార్పొరేషన్ బద్ధమై ఉండవలెను.".

4. ఈ చట్టములో 6వ పరిచ్ఛేదము తరువాత ఈ క్రింది అధ్యాయమును చొప్పించవలెను, అదేదనగా,- క్రొత్త అధ్యాయము-IIను చొప్పించుట.

**"అధ్యాయము-II**

6ఏ: ఈ అధ్యాయములో, సందర్భము ఇతర విధముగా కోరిననే తప్ప:-

(ఎ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బెవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఇందు ఇక మీదట "కార్పొరేషను"గా పేర్కొనబడు) అనగా ఆయా సమయములలో సవరించినట్లుగా దాని సంఘ స్థాపన పత్రము (ఎంఓఏ) మరియు సంఘ నిబంధనావళి ప్రకారము వీలు కల్పించబడినట్టి కార్యకలాపములను నిర్వహించుటకు మరియు చేపట్టుటకై సిఐఎన్ నెం.యు.15400ఏపి2015ఎస్‌జిసి097161ను కలిగి ఉండి కంపెనీల చట్టము, 2013 క్రింద స్థాపించబడిన కంపెని అని అర్థము;

(బి) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమునకు సంబంధించి "వెనుకబడిన తరగతులు" అను పదజాలము భారత సంవిధానములోని 15(4) మరియు 16(4) అనుచ్ఛేదముల క్రింద సామాజికముగా మరియు విద్యాపరముగా వెనుకబడిన తరగతుల జాబితాలోని అన్ని తరగతులు అను అర్థమును కలిగియుండవలెను మరియు అవి అన్నీ అందులో చేరియుండును;

(సి) "ప్రభుత్వము" అనగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము అని అర్థము;

(డి) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమునకు సంబంధించి "అనుసూచిత కులములు" అను పదములు భారత సంవిధానములోని 341వ అనుచ్ఛేదము క్రింద అధిసూచిత జాబితాలో సూచించినట్లుగా, అదే అర్థమును కలిగియుండవలెను;

(ఇ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమునకు సంబంధించి "అనుసూచిత జనజాతులు" అను పదములు, భారత సంవిధానములోని 342వ అనుచ్ఛేదము క్రింద అధిసూచిత జాబితాలో సూచించినట్లుగా అదే అర్థమును కలిగియుండవలెను;

(ఎఫ్) "రాష్ట్రము" అనగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము అని అర్థము.

6బి. కార్పొరేషను చట్టబద్ధస్థాయి: కార్పొరేషను ప్రధాన ఉద్దేశ్యములలో, ఇతర విషయములతో పాటు, ప్రస్తుత ఉద్దేశ్యములకు అదనముగా ఈ క్రిందివి చేరి యుండవలెను:

(1) ఈ చట్టము క్రింద కార్పొరేషనుకు అప్పగించిన వివిధ సంక్షేమ పథకములను అమలుచేయుట ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములోని అనుసూచిత కులములు, అనుసూచిత జనజాతులు మరియు వెనుకబడిన తరగతులకు చెందిన సభ్యుల హితములను పెంపొందించుటకై ప్రత్యేకముగా దాని ఆదాయమును వినియోగించుట.

(2) పై విషయ సంసిద్ధి కోసం, దాని ప్రధాన ఉద్దేశ్యములను నెరవేర్చు నిమిత్తము, అంటే మద్యంలో గుత్తాధిపత్యము మరియు ఇందు ఇక మీదట నిబంధించునట్లుగా, సంక్షేమ కార్యక్రమములను అమలుపరచుటకైన ప్రధాన ఉద్దేశ్యము నిమిత్తము, దాని ప్రత్యేక కార్యకలాపముల నుండి కార్పొరేషను భరించిన రుణ సర్వీసింగు కార్యకలాపము ఏదేని ఉన్నచో, దానిని తన ప్రధాన ఉద్దేశ్యములలో చేర్చుట:

అయితే, కార్పొరేషన్, పైవాటి ననుసరించి దాని సంఘ సంస్థాపన పత్రము మరియు సంఘ నిబంధనావళికి సవరణలను పొందవలెను మరియు కంపెనీల చట్టము, 2013లోని నిబంధనలకు బద్ధమై ఉండుటను కొనసాగించవలెను.

6సి. ప్రభుత్వము, 6డి పరిచ్ఛేదము క్రింద అప్పగించబడిన పథకములకు అదనముగా, అనుసూచిత కులములు, అనుసూచిత జనజాతులు మరియు వెనుకబడిన తరగతుల సభ్యుల హితములను పెంపొందించు నిమిత్తము ప్రారంభించిన సంక్షేమ కార్యక్రమముల అమలును ఆయా సమయములలో కార్పొరేషనుకు అప్పగించవలెను.

6డి. ప్రభుత్వముచే అధిసూచించబడునట్టి తేదీనుండి కార్పొరేషను, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములోని అనుసూచిత కులములు, అనుసూచిత జనజాతులు మరియు వెనుకబడిన తరగతులకు వైఎస్ఆర్ చేయూత, వైఎస్ఆర్ ఆసరా, జగనన్న అమ్మఒడి అని పిలువబడు సంక్షేమ కార్యక్రమములను అవి వర్తించు మేరకు, ప్రత్యేకించి కార్పొరేషను వాణిజ్య కార్యకలాపముల నుండి అమలుపరచుటకు బాధ్యత వహించవలెను:

ఈ పరిచ్ఛేదము ప్రయోజనముల నిమిత్తము :

(ఎ) వైఎస్ఆర్ చేయూత, ఆయా సమయములలో మార్పుచేయబడి, 2020, ఆగష్టు 21వ తేదీగల పిఆర్అండ్ఆర్డి (ఆర్డి-I) శాఖ జి.ఓ.ఆర్టి.నెం.488లో దానికి ఆపాదించిన అదే అర్థమును కలిగియుండవలెను.

(బి) వైఎస్ఆర్ ఆసరా, ఆయా సమయములలో మార్పు చేయబడి, 2020, ఆగష్టు 21వ తేదీగల పిఆర్ అండ్ ఆర్‌డి (ఆర్‌డి-I) శాఖ జి.ఓ.ఆర్‌టి.నెం. 654లో దానికి ఆపాదించిన అదే అర్థమును కలిగియుండవలెను.

(సి) జగనన్న అమ్మఒడి, ఆయా సమయములలో మార్పు చేయబడి 2019, నవంబరు, 4వ తేదీగల పాఠశాల విద్య (ప్రోగ్-II) శాఖ జి.ఓ.ఎంఎస్.నెం. 79లో దానికి ఆపాదించిన అదే అర్థమును కలిగియుండవలెను.

6ఇ. (1) కార్పొరేషను, వ్యాపారము మరియు వ్యవహారములకు సంబంధించిన లెక్కల పుస్తకములు మరియు ఇతర పుస్తకములను, కంపెనీల చట్టము, 2013 క్రింద విహితపరచిన అట్టి ప్రరూపము మరియు అట్టి రీతిలో నిర్వహించవలెను.

(2) కార్పొరేషను లెక్కలను, భారత కంప్ట్రోలరు మరియు ఆడిటరు జనరలును సంప్రదించి ప్రభుత్వముచే నియమించబడిన ఆడిటరుచే ఆడిటు చేయించవలెను.

(3) ఆర్థిక సంవత్సరము చివరి నుండి ఆరు (6) మాసములలోగా కార్పొరేషను, ఆడిటు చేయబడిన లెక్కల నకలును, ఆడిటరు నివేదిక నకలుతో కలిపి ప్రభుత్వమునకు పంపించవలెను.

(4) ప్రభుత్వము, లెక్కలు మరియు నివేదికకు సంబంధించి తరువాత వచ్చే సంవత్సరము ముగియుటకు ముందు వీలైనంత త్వరగా, ఉప-పరిచ్ఛేదము (3) క్రింద దానికి పంపబడిన కార్పొరేషను లెక్కలను, ఆడిటు నివేదికతో కలిపి రాష్ట్ర శాసనమండలి సమక్షములో ఉంచునట్లు చేయవలెను.

6ఎఫ్. (1) 6ఇ పరిచ్ఛేదములో ఏమి ఉన్నప్పటికీ, ప్రభుత్వము, అది ఉచితమని భావించినట్టి వ్యక్తిచే కార్పొరేషను లెక్కల ఆడిటు ఏకకాలికముగా జరపవలెనని ఉత్తరువు చేయవచ్చును. ప్రభుత్వము, ఏదేని ప్రత్యేక వ్యవహారము లేక ఒక ప్రత్యేక కాలావధికి చెందిన వ్యవహారముల తరగతి లేక పరంపరకు సంబంధించిన కార్పొరేషను లెక్కలను అది ఉచితమని భావించినట్టి వ్యక్తిచే ప్రత్యేకముగా ఆడిటు చేయుటకు కూడా ఆదేశించవచ్చును.

(2) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ఒక ఉత్తరువు చేయబడినపుడు, కార్పొరేషను, అట్టి అన్ని లెక్కలను ఆడిటు కొరకు దాఖలు చేయవలెను లేదా దాఖలు చేయునట్లు చూడవలెను. మరియు ఆడిటు నిమిత్తము సదరు వ్యక్తి కోరునట్టి సమాచారమును అతనికి సమకూర్చవలెను.".

5. అట్లు చొప్పించబడిన చట్టములోని 6ఎఫ్ పరిచ్ఛేదము తరువాత మరియు 7వ పరిచ్ఛేదమునకు ముందు ఈ క్రింది అధ్యాయమును చొప్పించవలెను, అదేదనగా,- అధ్యాయము-IIIను చొప్పించుట.

"అధ్యాయము-III"

6. (1) ఆంధ్రప్రదేశ (స్వదేశంలో తయారైన విదేశీ మద్యము, విదేశీ మద్యముల వ్యాపార క్రమబద్ధీకరణ) (సవరణ) అధ్యాదేశము, 2021ను ఇందుమూలముగా రద్దు చేయడమైనది. రద్దు మరియు వ్యావృత్తులు. 2021లోని 15వ అధ్యాదేశము.

(2) అట్టి రద్దుతో సంబంధము లేకుండా, సదరు అధ్యాదేశము క్రింద ఏదైనా చేసిన లేదా ఏదేని చర్య తీసుకున్నప్పటికీ ఈ చట్టము క్రింద చేసిన లేదా తీసుకున్నట్లుగా భావించబడవలెను.

## ఉద్దేశాలు కారణాలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బెవరేజెస్ కార్పొరేషను, ఆంధ్రప్రదేశ్ (స్వదేశంలో తయారైన విదేశీ మద్యము, విదేశీ మద్యముల వ్యాపార క్రమబద్ధీకరణ) చట్టము, 1993లోని 6(1) పరిచ్ఛేదము క్రింద, 2019లోని 23వ చట్టము ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతటికి దుకాణము ద్వారా విక్రయించు ప్రత్యేక హక్కు ఇప్పుడు ప్రదత్తము చేయబడి, కంపెనీల చట్టము 2013లోని నిబంధనల క్రింద రిజిష్టరు చేయబడి మరియు 2015వ సంవత్సరములో సిఐఎన్‌యు15400ఎపి2015ఎస్‌జిసి 097161ను కలిగివున్న ఒక ప్రభుత్వ కంపెనీ అయివున్నది.

చట్టములోని పథకము మరియు కంపెనీ కార్యవ్యవహారముల స్వభావములో, కంపెనీల చట్టము, 2013లోని నిబంధనలను పాటిస్తూ నిర్వహించుటలో కంపెనీ, దాని సిబ్బంది, మౌలిక సదుపాయములు మరియు ఆస్తులతో స్వతంత్ర మనుగడ మరియు నిర్వహణలతో రాష్ట్ర ప్రభుత్వ సాధనముగా ఒక రెవెన్యూ ఆర్జిత కంపెనీ అయివుండి, ఏదేని మద్యం కార్యకలాపం స్వతహాగా అదనపు వాణిజ్య అంశం అయినందున, అదే వాణిజ్యములో గుత్తాధిపత్యమును కలిగివున్న కార్పొరేషను, సామాజిక మరియు సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను నెరవేర్చుటకు మరియు సమర్థించుటకు తన సంపూర్ణ బాధ్యతలో భాగంగా అనుసూచిత కులములు, అనుసూచిత జనజాతులు మరియు వెనుకబడిన వర్గములకు చెందిన సభ్యుల అవసరములను ప్రత్యేకముగా తీర్చుటకై తన రాబడుల నుండి సంక్షేమ చర్యలను చేపట్టుటకు వీలు కల్పిస్తున్నది;

కంపెనీ ఈ క్రింది విధముగా పరిమితి చేయబడిన తన లక్ష్యములతో పనిచేయుచున్నది:

(1) మానవ వినియోగమునకు తగినట్లు ఉండే అన్ని రకముల ఆల్కాహాలు మరియు అన్ని ఇతర బెవరేజెస్ మరియు శుద్ధిచేయబడిన జలముల వ్యాపారము చేయుటకు ఆల్కాహాలులో ప్రభుత్వ టోకు మరియు చిల్లర వర్తకము, వర్తకుడు, పంపిణీదారు, రవాణాదారు, ఉద్యోగి, బ్రోకర్, ట్రస్టీలు, అటార్నీలు, రాయితీదారుకు లేక ఇతర విధముగా సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము తరఫున అట్టి కార్యకలాపము లేదా కార్యకలాపములను చేపట్టుటకు తయారీదారు, కొనుగోలుదారు, ఉత్పత్తిదారు, ప్రాసెసర్, పెంపకందారు, ఫెర్మంటేటర్, డిస్టిలర్, రిఫైనర్, మేకర్, ఇన్వెంటర్, కన్వర్టర్, దిగుమతిదారు, ఎగుమతిదారు, ఇండెంటరు, బాట్లర్, వర్తకుడు, కొనుగోలుదారు, అమ్మకందారు, చిల్లర వర్తకుడు, టోకు సరఫరాదారు, ప్యాకర్, మూవర్, ప్రిజర్వర్, స్టాకిస్ట్, ప్రతినిధి లేక ఏజెంటు, సబ్-ఏజెంటు, కమీషన్ ఏజెంటు, మరీ ముఖ్యంగా కమీషన్‌పై ఏజెంటుగా వ్యాపారమును నిర్వహించుట;

(2) పారిశ్రామిక వినియోగమునకు తగినట్లు ఉండే రెక్టిఫైడ్ స్పిరిట్లు, అన్ని రకముల ఆల్కాహాలు మరియు ఇతర స్పిరిట్ల వ్యాపారము చేయుటకు ఆల్కాహాలు, వర్తకుడు, పంపిణీదారు, రవాణాదారు, ఉద్యోగి, బ్రోకరు, ట్రస్టీలు, అటార్నీలు, రాయితీదారు లేక ఇతర విధముగా ప్రభుత్వ టోకు మరియు చిల్లర వర్తకమునకు సంబంధించి తయారీదారు, కొనుగోలుదారు, ఉత్పత్తిదారు, ప్రాసెసర్, పెంపకందారు, ఫెర్మంటేటర్, డిస్టిలర్, రిఫైనర్, మేకర్, ఇన్వెంటర్, కన్వర్టర్, దిగుమతిదారు. ఎగుమతిదారు, ఇండెంటరు, బాట్లర్, వర్తకుడు, కొనుగోలుదారు, అమ్మకందారు, చిల్లర వర్తకుడు, టోకు సరఫరాదారు, ప్యాకర్, మూవర్, ప్రిజర్వర్, స్టాకిస్ట్, ప్రతినిధి లేక ఏజెంటు, సబ్-ఏజెంటు, కమీషన్ ఏజెంటు, మరీ ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము కొరకు ఏజెంటుగా వ్యాపారమును నిర్వహించుట;

అనుసూచిత కులములు, అనుసూచిత జనజాతులు మరియు వెనుకబడిన తరగతుల ప్రయోజనము కొరకు ప్రత్యేకముగా ప్రాముఖ్యత కల్పించబడిన సాంఘిక సంక్షేమ కార్యక్రమ అమలును చేపట్టు ఉద్దేశ్యముతో కార్పొరేషనుకు అధికారము నిచ్చుటకుగాను, మరియు రాష్ట్ర శాసనము ద్వారా క్రమబద్ధము చేయబడిన ఒక సంస్థ స్థాయిని దానికి కల్పించు ఉద్దేశ్యముతో శాసనమండలికి జవాబుదారీతో సహా తన కార్యకలాపములపై శాసనిక పర్యవేక్షణ యొక్క తగిన నిబంధనలతో ప్రభుత్వముచే ప్రకటించబడిన సంక్షేమ పథకముల అమలుతో సహా, దాని వివిధ కృత్యములను నిర్వహించుటకుగాను శాసనికముగా వీలుకల్పించబడిన ఒక సంస్థ స్థాయిని ఒసగుటకు నిర్ణయించడమైనది;

శాసనమండలి సమావేశములో లేనందునను మరియు సాంఘిక సంక్షేమ కార్యక్రమములను చేపట్టుట మరియు వాటి ఆనుషంగిక కార్యకలాపములు ఒక నిరంతర ప్రక్రియగా ఉన్నందుననూ, కార్పొరేషను కృత్యములకు శాసనబద్ధమైన మద్దతును కల్పించుటకు అత్యవసర పరిస్థితులు ఏర్పడినవి. కోవిడ్-19 పరిస్థితి మరియు కోవిడ్-19 మూడవ వేవ్ సంభావ్యత దృష్ట్యా శాసనమండలి ఏదేని సమయములో వెంటనే సమావేశము కానందునను, మరియు ఈ అధ్యాదేశము క్రింద ప్రతిపాదించిన సవరణలను పురస్కరించుకొని కార్పొరేషనుచే కార్యకలాపములను చేపట్టవలసి ఉన్నందునను, ఎస్‌సిలు, ఎస్‌టిలు, బిసిల సభ్యులకు ప్రయోజనములను సమర్థవంతంగా అందించు ఉద్దేశ్యములను సాధించుటకుగాను ప్రత్యేక ప్రాధాన్యతగల ప్రతిష్ఠాత్మకమైన మౌలిక సదుపాయములు, గుర్తింపు పొందిన సిబ్బంది మరియు కార్పొరేషను కార్యకలాపములకు వీలుకల్పించుటలో జాప్యము చేయబడరాదు. భారత సంవిధానములోని 213వ అనుచ్ఛేదమును పాటించుటకు, దానికి శాసనిక ఆమోదమును పొందుటకు గాను, రాష్ట్ర ప్రభుత్వము విద్యుక్త బాధ్యతతో ఈ అధ్యాదేశమును జారీ చేయవలసిన బాధ్యత ఉన్నందునను, ఈ చట్టము క్రింద వీలుకల్పించిన కార్పొరేషను కార్యకలాపములు అనేక ఏజెన్సీలతో సమన్వయము మరియు కాంట్రాక్టుల ప్రమేయం కలిగి ఉన్నందునను శాసనమండలికి జవాబుదారీ బాధ్యతలతో చట్టబద్ధమైన స్థాయిని అది కలిగి ఉండుటకు ఈ అధ్యాదేశమును జారీచేయుట ప్రజా ప్రయోజనము దృష్ట్యా అత్యవసరమై ఉన్నది;

రాష్ట్ర శాసనమండలి ప్రోరోగ్ చేయబడి, సమావేశములో లేనందున, మరియు పై నిర్ణయమును వెంటనే అమలుచేయవలెనని నిర్ణయించినందున మాన్యశ్రీ గవర్నరు 2 సెప్టెంబరు, 2021వ తేదీన జారీచేసిన ఆంధ్రప్రదేశ్ (స్వదేశంలో తయారైన విదేశీ మద్యము, విదేశీ మద్యముల వ్యాపార క్రమబద్ధీకరణ) (సవరణ) అధ్యాదేశము, 2021 (2021లోని 15వ ఆంధ్రప్రదేశ్ అధ్యాదేశము)ను 3 సెప్టెంబరు, 2021వ తేదీన ఆంధ్రప్రదేశ్ గెజెటులో ప్రచురించడం జరిగింది.

ఈ బిల్లు పై నిర్ణయమును అమలు చేయుటకు సదరు అధ్యాదేశము స్థానే ప్రవేశపెట్టబడినది.

కళత్తూరు నారాయణస్వామి
ఉప ముఖ్యమంత్రి (ఆబ్కారీ).

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ (స్వదేశంలో తయారైన విదేశీ మద్యము, విదేశీ మద్యముల వ్యాపార క్రమబద్ధీకరణ) (సవరణ) బిల్లు, 2021ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

**కళత్తూరు నారాయణస్వామి**
ఉప ముఖ్యమంత్రి (ఆబ్కారీ).

**పి. బాలకృష్ణమాచార్యులు,**
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.